సాక్షి విశాఖపట్నం

శనివారం : 17 : ఫిబ్రవరి : 2024



నిరాశ్రయులను తరలించండి

నిరాశ్రయులను జీవీఎంసీ నిర్వహిస్తున్న నైట్ షెల్టర్లకు తరలించేలా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్ ఆదేశించారు. IIలో



విశ్వనగరంగా విశాఖ..

విశాఖను విశ్వనగరంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి లక్ష్యమని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. IIలో


ఈపీడీసీఎల్ డైరెక్టర్‌గా శ్రీనివాసమూర్తి



ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా సి.శ్రీనివాసమూర్తి శుక్రవారం కార్పొరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. IIలో

ఏం వెలగబెట్టారని..

అంటకాగుతున్నారు..?



- విశాఖపై 'మద్యం' విషం చిమ్మినందుకా..?
- ప్రశాంత నగరంలో అరాచకపర్వానికి బీజం వేసినందుకా..?
- 2014 ఎన్నికల నుంచి యాదవ సామాజికవర్గాన్ని ఓడించినందుకా..?
- వంశీకృష్ణకు తూర్పు నియోజకవర్గం ప్రజల సూటి ప్రశ్న
- కార్పొరేటర్‌గా వంశీ గెలవకుండా కుయుక్తులు పన్నిన వెలగపూడి
- వైఎస్సార్‌సీపీ పెద్దల రాకతో కార్పొరేషన్ ఎన్నికల్లో ఆగిన రిగ్గింగ్ పర్వం
- పార్టీ సహాయంతో అతికష్టమ్మీద నెగ్గిన వంశీ
- తాను ఎదగకుండా అడ్డుకున్న వెలగపూడితో వంశీ చెట్టపట్టాలు
- అడ్డగోలు పంచాయితీలు, దందాలకు చేయందిస్తున్న వైనం

సాక్షి, విశాఖపట్నం : ప్రశాంతంగా ఉండే విశాఖకు విష సంస్కృతి, నేరసంస్కృతిని పరిచయం చేశారు. రౌడీయిజం వేళ్లూనుకుంది. గొడవలు, ఘర్షణలు నిత్యకృత్యమయ్యాయి. ఇందుకు పాతికేళ్ల క్రితం వలస వచ్చిన ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబే కారణమన్నది నగరంలో ఏ ఒక్కరిని అడిగినా చెబుతారు. తూర్పు నియోజకవర్గంలో యాదవ సామాజిక వర్గానికి సారథిగా శాసనసభకు పంపించేందుకు పలుమార్లు వైఎస్సార్‌సీపీ ప్రయత్నించినా.. తన అక్రమ సంపాదనతో, దొంగ ఓట్లతో గెలిచి.. వంశీకృష్ణను తొక్కేశారు. కార్పొరేటర్‌గా పోటీ చేసే సమయంలోనూ వంశీని ఓడించేందుకు కుయుక్తులు పన్నిన వెలగపూడితోనే ఇప్పుడు అంటకాగుతుండడాన్ని నియోజకవర్గ ప్రజలు అసహ్యించుకుంటున్నారు. వెలగపూడితో చేయి కలపడమంటే..అడ్డగోలు పంచాయితీలు, దందాలకు వంశీ చేయందిస్తున్నట్లు అంటూ సూటిగా ప్రశ్నిస్తున్నారు.

టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి గురించి ప్రత్యేకంగా పరిచయం చెయ్యనక్కర్లేదు. విజయవాడలోని ఏలూరు రోడ్డులో 30 ఏళ్ల క్రితం బతుకునీడ్చేందుకు రాగమాలిక ఆడియో షాపులో క్యాసెట్‌లు అద్దెకిచ్చే పని వెలగపూడిది. ఇదంతా పగలు..రాత్రిళ్లు అదే షాపును అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చేసేవారు. దేవినేని నెహ్రూ అనుచరగణంలో ఉంటూ 1986 డిసెంబర్ 26న ఎమ్మెల్యే వంగవీటి మోహన్‌రంగా హత్య కేసులో మూడో నిందితుడయ్యాడు. రంగా హత్య దరిమిలా కోస్తా జిల్లాల్లో చెలరేగిన 'వర్గ' కక్షల నేపథ్యంలో క్యాసెట్ దుకాణమే కాదు.. బెజవాడ కూడా వదిలేసి...సరిగ్గా చెప్పాలంటే పారిపోయి విశాఖకు వల సొచ్చిన వెలగపూడి.. తొలుత ఎంవీపీ కాలనీ సెక్టార్-6లోని బిల్డింగ్‌లో టెలెక్స్ పేపర్లు తయారు చేసే ఓ వ్యాపారి వద్ద తలదాచుకున్నారు. ఆ తర్వాత ఓ దినపత్రిక అడ్వర్టైజ్‌మెంట్ సంస్థ అయిన కిరణ్ యాడ్స్‌లో చిన్న గుమాస్తాగా మారి.. తర్వాత షిర్డీ సాయి స్కీం ఫైనాన్స్ కంపెనీ పెట్టి జనాలను నిలువునా ముంచి.. మద్యం సిండికేట్ వైపు దృష్టిసారించి..జనప్రియ సిండికేట్ వ్యాపారులను టెండర్లు వేయొద్దంటూ బెదిరించి దౌర్జన్యం చేయించారు.

దీంతో అప్పట్లో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ తెరిచేందుకు అంతా సిద్ధం చేశారు. అప్పటి ఏసీపీ రంగరాజు కాళ్లావేళ్లా పడటంతో రౌడీషీట్ తెరవలేదని అంటారు. ఇక రౌడీరాజకీయం తెలియని విశాఖ నగరానికి విజయవాడ రౌడీలు, గూండాలను అతిథులుగా తీసుకొచ్చి కబడ్డీ పోటీలు, విశాఖ సంస్కృతికి సంబంధం లేని కోడిపందేల పోటీలు నిర్వహించారు.

టీడీపీ అండతో అరాచకాలు

2009లో విశాఖ తూర్పు నుంచి టీడీపీ తరఫున అనూహ్యంగా ఎమ్మెల్యే అయ్యా. ఆ ఎన్నికల వేళ వైఎస్సార్ ప్రభంజనం నేపథ్యంలో టీడీపీ తరఫున పోటీ చేసేందుకు సీనియర్ నేతలెవ్వరూ ముందుకు రాలేదు. దీంతో లిక్కర్ వ్యాపారంతో హల్‌చల్ చేస్తున్న వెలగపూడి టికెట్ దొరకబుచ్చుకుని పోటీ చేశారు. పీఆర్పీతో ముక్కోణపు పోటీతో అతి తక్కువ ఓట్లతో బయటపడ్డారు. ఆ సమయంలో వెలగపూడి మీద ఓటమి చవి చూసింది వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవే. ఎమ్మెల్యే అయ్యాక వెలగపూడి అరాచకాలకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. టీడీపీలోనే ఉంటూ అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గంలోని మున్సిపల్‌శాఖ మంత్రి మహీధర్ రెడ్డి అండతో వుడా భూములను కాజేశారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. సెక్టార్-2లో ఓ బహుళ అంతస్తుల భవనం కోసం అమాయక రజకులను ఖాళీ చేయించడం, ఆ భవన యజమాని అడిగినంత డబ్బులు ఇవ్వలేదని తిరిగి వారిపైనే దౌర్జన్యం చేయడం..రుషికొండసర్వే నం.21/ఏ,బీల్లో 650 గజాల గెడ్డ పోరంబోకు దురాక్రమణ, రోడ్డు విస్తరణలో స్థలం పోయిందని వుడా అధికారులను బెదిరించి రుషికొండ లేబౌట్‌లో రెండు ప్లాట్లను అప్పనంగా కొట్టేయడం.. ప్రతిష్టాత్మక ఆంధ్రవిశ్వవిద్యాలయ భూముల ఆక్రమణ, వర్సిటీలో వర్గ రాజకీయాలు జొప్పించి కలుషితం చేయడం, ఆరిలోవ ప్రాంతంలో వెలగపూడి యువసేన పేరిట దందాలు.. హంతకులు, నేరస్తులకు అండగా ఉండటం.. దౌర్జన్యాలు, దందాలతో లెక్కలేనన్ని కేసులు... ఇలా చెప్పుకుంటూ వెలగపూడి నేరచరిత చాంతాడంత.

మద్యం కంపు తప్ప ఏమీ లేదు..!

తూర్పు నియోజకవర్గంలో పెద్దసంఖ్యలో ఉన్న బీదబిక్కి ప్రజలను కేవలం ఓటర్లుగానే చూస్తూ.. పండుగలకు, పబ్బాలకు చిల్లర విరాళాలిచ్చి వారిని చీప్ లిక్కర్ మద్యంలో ముంచెత్తి.. రక్తాన్ని పీల్చేస్తున్న రాబందుగా వెలగపూడిపై ఎన్ని విమర్శలు వెల్లువెత్తినా ఏమాత్రం పట్టించుకోరు. అదే మద్యం పంథా.. అదే మత్తు మందుతో జనాలను ముంచే పనిలోనే మునిగితేలుతుంటారు. దాదాపు 15 ఏళ్ల ఎమ్మెల్యేగా వెలగబెట్టినప్పటికీ తూర్పు నియోజకవర్గంలో నేను ఈ ఒక్క మంచి పని చేశాను... అని చెప్పుకునే పరిస్థితి వెలగపూడికి లేదు. మాస్ అప్పీల్ ట్రిక్కులతో ప్రజలను పదేళ్లగా మాయ చేస్తూ మొత్తంగా విశాఖపై విషం చిమ్మిన వెలగపూడితో వంశీ అంటకాగడమేంటని ముక్కున వేలేసుకుంటున్నారు. ఇన్నాళ్లూ వంశీపై ఉన్న కాస్తా సానుభూతి కూడా ఇప్పుడు లేని పరిస్థితి దాపురించింది. ఎప్పుడు ఓటమి ఎదురైనా.. అక్కున చేర్చుకొని.. అత్యుత్తమ స్థానంలో కూర్చోబెట్టినా.. వైఎస్సార్‌సీపీపైనా, పార్టీ నేతలపైనా నోటికొచ్చినట్లు వంశీ మాట్లాడుతూ.. ఇన్నాళ్లూ సానుభూతి చూపించిన 'తూర్పు' ప్రజలే విస్మరించే స్థితికి దిగజారిపోయారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి.

వంశీకృష్ణను తొక్కేసిన వెలగపూడి

ఎడ్యుకేషన్ సిటీగా వెలిగిన విశాఖ నగరాన్ని ఎడిక్షన్ సిటీగా మార్చేసింది ఎవరంటే... టీడీపీ నేతలు కూడా వెలగపూడి రామకృష్ణ పేరే చెబుతారు. లిక్కర్ మాఫియాగా అవతరించిన వెలగపూడి.. విశాఖలో మద్యం సిండికేట్‌ను శాసించే స్థాయికి వెళ్లిపోయాడు. 2014లో ఎన్నికల్లో యాదవ సామాజికవర్గం నుంచి శాసనసభకు ఒకర్ని పంపించాలన్న ఉద్దేశంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వంశీకృష్ణకు తూర్పు టికెట్ కేటాయించారు. ఈ ఎన్నికల్లో వెలగపూడి.. తన మద్యం, డబ్బు ప్రభావంతో వంశీని ఓడించారు. 2019లో అదే సామాజికవర్గానికి చెందిన అక్కరమాని విజయనిర్మలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీటు కేటాయిస్తే.. వెలగపూడి అదే మార్కు దొంగరాజకీయం చేశారు. ఓటర్ల తుదిజాబితా విడుదలైన తర్వాత కొత్తగా మార్పులు, చేర్పులకు ఎన్నికల కమిషన్ ఇచ్చిన అవకాశాన్ని అనువుగా తీసుకొని ఏకంగా 40 వేలకు పైగా ఓటర్లను కేవలం 73 రోజుల్లో వెలగపూడి తన నియోజకవర్గంలో చేర్పించారు. ఆ ఎన్నికల్లో 20 వేల పైచిలుకు మెజార్టీతో గెలిచారు. అంటే తను చేర్పించిన ఓట్లతోనే వెలగపూడి నెగ్గగలిగారు. ఇక 2021లో 21వ వార్డులో కార్పొరేటర్‌గా అవకాశం కల్పిస్తే.. వెలగపూడి ఓడించేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. పోలింగ్ బూత్ వద్ద తన అనుచరులతో హల్‌చల్ చేసి రిగ్గింగ్‌కు యత్నించగా.. వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి, పెద్దలు వచ్చి అక్కడ పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో అతికష్టమ్మీద 2,275 ఓట్లు మెజారిటీతో వంశీ గట్టెక్కారు. ఇలా ప్రతి ఎన్నికలోనూ తనని తొక్కేసి.. రాజకీయ భవిష్యత్తు లేకుండా చేసిన వెలగపూడితో వంశీ చెట్టపట్టాలేసుకొని తిరుగుతుండటం రాజకీయ వ్యభిచారమేనంటూ నియోజకవర్గ ప్రజలు ఈసడించుకుంటున్నారు.

● ఓం సూర్యాయ నమః



ప్రత్యక్ష భగవానుడు సూర్యనారాయణుడు. త్రిమూర్తి స్వరూపంగా, తేజో మూర్తిగా, ఆరోగ్య ప్రదాతగా భక్తుల ఆరాధనలు అందుకునే ఆదిత్యుడిని రథ సప్తమి పర్వదిన వేళ మనసారా అర్చించారు. సముద్ర తీరంలో దినకరుడికి అర్ఘ్యం సమర్పించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. – బీచ్‌రోడ్డు

రాజ్యసభ ఎన్నికల్లో ఏకగ్రీవం.. భవిష్యత్తుకు సంకేతం

- వైఎస్సార్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి
- విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన నాయకులు



విశాఖ విమానాశ్రయం నుంచి బయటకు వస్తున్న వైవీ సుబ్బారెడ్డి

గోపాలపట్నం: రాజ్యసభ ఎన్నికల్లో ఏకగ్రీవం కావడం భవిష్యత్తు ఎన్నికలకు ఇదో సంకేతమని వైఎస్సార్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. విజయవాడ నుంచి శుక్రవారం విశాఖ వచ్చిన ఆయనకు విమానాశ్రయంలో పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో రాజ్యసభ సభ్యుడిగా అవకాశం వచ్చిందని, ఇందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయంతో వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఏవిధమైన తీర్పు వస్తుందో అర్థమవుతుందన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నాయన్నారు. ప్రభుత్వం పని తీరును స్వయంగా అనుభవించిన వారు, లబ్ధి పొందిన వారు జగనన్న వెంటే ఉంటామని ఇప్పటికే నిర్ణయించుకున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చేసిన పనులపై చర్యలు తీసుకుంటే.. ప్రతిపక్షాలు విధ్వంసం అంటున్నారు.. ఇదే వారి ఉద్దేశమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడానికే ఇటీవల ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని వేదికగా చేసుకున్నారని మండిపడ్డారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులంతా విభజన హామీలపై, రాజధాని అంశంపై కేంద్రంతో పోరాటం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రం ప్రభుత్వం విశాఖను పరిపాలన రాజధానిగా చేసేందుకు కృషి చేస్తుందన్నారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, కార్పొరేటర్ ముమ్మన దేవుడు, పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, తుల్లి చంద్రశేఖర్ యాదవ్, శ్రీదేవి వర్మ, తదితరులు వైవీ సుబ్బారెడ్డికి స్వాగతం పలికారు.

ఇద్దరూ కలిసివచ్చినా నా విజయం ఆపలేరు

వంశీకృష్ణ, వెలగపూడికి ఎంపీ ఎంవీవీ కౌంటర్



మాట్లాడుతున్న ఎంపీ ఎంవీవీ

ఎంవీపీకాలనీ: టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, జనసేన నాయకుడు వంశీకృష్ణ శ్రీనివాస్ తనపై చేసిన వ్యాఖ్యలపై ఎంపీ ఎంవీవీ ఘాటుగా స్పందించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఇద్దరూ కలిసి తనపై పోటీకి వచ్చినా ఓడిపోవడం ఖాయమన్నారు. టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే ఎంపీ ఎంవీవీ అంతుతేలుస్తామంటూ వారు చేసిన వ్యాఖ్యలపై ఎంపీ ఎంవీవీ స్పందించారు. శుక్రవారం లాసన్స్ బే కాలనీలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ కౌంటర్ ఇచ్చారు. ఆ కూటమికి అధికారంలోకి వచ్చే సీన్ లేదన్నారు. వంశీకృష్ణకు వైఎస్సార్‌సీపీలో గౌరవప్రదమైన పదవి కట్టబెట్టినా ద్రోహం చేశాడన్నారు. పార్టీ నుంచి బయటకు వెళ్లిన తరువాతే అదేపనిగా తనపై విమర్శలు చేస్తున్నాడని, పద్ధతి మార్చుకోకపోతే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. పార్టీ ఎన్నిసార్లు టికెట్టు ఇచ్చినా గెలవలేని దద్దమ్మ నాపై వ్యాఖ్యలు చేయడమేంటని ప్రశ్నించారు. విజయసాయిరెడ్డి ప్రోత్సాహం లేకుంటే వార్డు కార్పొరేటర్‌గా కూడా వంశీ గెలిచేవాడు కాదన్నారు. తాను 25 లక్షల మంది ఓటర్లకు ప్రతినిధినని, ఆ విషయం వంశీకృష్ణ గుర్తుపెట్టుకోవాలన్నారు. కొన్నిసార్లు వంశీని చూస్తే జాలేస్తుందన్నారు. సినిమాల్లో హాస్యనటుడిగా తలపిస్తున్నాడన్నారు. కాపులు దైవంగా భావించే వంగవీటి మోహన్‌రంగాను అతి దారుణంగా హత్యచేసిన కేసులో నిందితుడిగా ఉన్న రామకృష్ణబాబు వెంట వంశీకృష్ణ తిరగడం సిగ్గు చేటన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వెలగపూడి తూర్పు నియోజకవర్గానికి చేసింది శూన్యమన్నారు.బలమైన సామాజికవర్గంగా ఉన్న యాదవులకు ఏంచేశారో చెప్పాలన్నారు. కనీసం ఒక్క యాదవ నాయకుడికి ప్రాధాన్య మివ్వలేదని, ఒక్క పదవికూడా ఆ సామాజికవర్గ వ్యక్తికి ఇప్పించలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విశాఖలోను, తూర్పులో యాదవులకు రాజకీయ ప్రాధాన్యం పెరిగిందన్నారు.వచ్చే ఎన్నికల్లో గెలిచే దమ్ములేకే ఈ దద్దమ్మలిద్దరూ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. దమ్ముంటే తనపై చేసిన వ్యాఖ్యలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. మీడియా సమావేశంలో పలువురు పార్టీ ముఖ్యనాయకులు, కార్పొరేటర్లు, వార్డు ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

వంశీపై పోలీసులకు ఫిర్యాదు

జనసేన నేత వంశీకృష్ణ శ్రీనివాస్‌పై ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఎంవీపీ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తనపై వివాదస్పద వాఖ్యలు చేసిన వంశీకృష్ణపై చర్యలు తీసుకోవాలని ఎంవీపీ కాలనీ సీఐకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఫిర్యాదును పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎంవీపీ పోలీసులు వెల్లడించారు.

న్యూస్‌రీల్


నెలాఖరుకు టిడ్కో ఇళ్ల పూర్తి



కొమ్మాదిలో టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న ఏపీ టిడ్కో చైర్మెన్ ప్రసన్న కుమార్

కొమ్మాది : రాష్ట్రంలో 1,50,000 టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఏపీ టిడ్కో చైర్మెన్ ప్రసన్న కుమార్ అన్నారు. శుక్రవారం కొమ్మాదిలో 336 గృహ సముదాయాలను ఆయన పరిశీలించారు. ముఖ్యమంత్రి ర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా నగరపాలక సంస్థలో ఏపీ టిడ్కో గృహసముదాయాల్లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించినట్లు తెలిపారు. ఫిబ్రవరి చివరి నాటికి అన్ని సదుపాయలతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.

ఆడుదాం ఆంధ్రా విజేతలకు అభినందన



విజేతలను అభినందిస్తున్న కలెక్టర్

విశాఖ స్పోర్ట్స్ : ఆడుదాం ఆంధ్రలో విజేతలుగా నిలిచిన విశాఖకు చెందిన సచివాలయాల క్రీడాకారులను కలెక్టర్ ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ శుక్రవారం అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలను విశాఖ వేదికగానే ఐదు క్రీడాంశాల్లో నిర్వహించగా జిల్లా స్థాయిలో 26 జిల్లాల మెన్, వుమెన్ జట్లు పాల్గొన్నాయి. మహిళల కబడ్డీలో లాసన్స్‌బే కాలనీ సచివాలయం జట్టు విజేతగా నిలివగా మెన్ క్రికెట్‌లో నక్కవానిపాలెం సచివాలయం జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఇరుజట్ల క్రీడాకారులను కలెక్టర్, జేసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీవో జూన్ గాలియట్ పాల్గొన్నారు.

శారదాపీఠంలో ఆధ్యాత్మిక వైభవం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు



యాగ శాలలో అమ్మవారికి పూజలు చేస్తున్న స్వామీజీలు

పెందుర్తి: జగన్మాత సన్నిధి ఆధ్యాత్మిక చింతనతో ఓలలాడింది. శారదాంబ ప్రాంగణంలో వేద ఘోషతో ప్రతిధ్వనించింది. సర్వప్రాణి శ్రేయస్సు కోసం తలపెట్టిన రాజశ్యామల, వనదుర్గ హోమాలతో ఆధ్యాత్మికత గుభాళించింది. రెండోరోజు శుక్రవారం యజ్ఞయాగాదులు దిగ్విజయంగా జరిగాయి. రథసప్తమి సందర్భంగా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామీజీ, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీ సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు జరిపారు. పండితులు సూర్యనమస్కారాలతో ఆదిత్యుడిని కొలిచారు. పీఠం అనుష్టాన దేవత శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారు విశేష అలంకరణలో దాసాంజనేయస్వామి, మేధాదక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు ఆచరించారు. గోమాతకు పూజ చేసి నైవేద్యం అందించారు. జమ్మిచెట్టు ప్రదక్షిణ చేశారు. సాయంత్రం శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో భ్రమరాంబ సమేత మల్లికార్జున కల్యాణం వైభవంగా జరిగింది.

కల్యాణాన్ని వందలాది మంది భక్తులు తిలకించారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం సారథ్యంలో పీఠంలో శ్రీనివాస కల్యాణం వేడుకగా నిర్వహించనున్నట్లు పీఠం ప్రతినిధులు తెలిపారు.

జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మల్లికార్జున, సీపీ రవిశంకర్, జేసీ మయూర్

మహారాణిపేట: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు దాదాపు పూర్తయినట్లు కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఎన్నికలకు సంబంధించి జిల్లాల్లో చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సాయంత్రం సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరం నుంచి కలెక్టర్ మల్లికార్జున, పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జాయింట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఫకీరప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1,941 కేంద్రాల్లో ఫర్నిచర్, లైటింగ్, ర్యాంపులు, టాయిలెట్స్, తాగునీరు వంటి సదుపాయాలను సిద్ధం చేశామన్నారు. ఇప్పటివరకు 6,7,8 ఫారాలు 51,982 రాగా వాటిలో కొన్ని పరిశీలించి ఆమోదించామన్నారు. మరికొన్ని 38,295 ఫారాలు పెండింగ్ ఉన్నాయన్నారు. వీటిని వారంలోగా పరిష్కరిస్తామని తెలిపారు. పోలింగ్ అధికారుల్లో 120 శాతం సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామన్నారు. జిల్లా కలెక్టర్‌తో కలిసి అవసరమైన వాహనాలు,ఇతరత్రా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారులు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీల నియామకం

సాక్షి, విశాఖపట్నం: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అనుబంధ విభాగాల కమిటీలో కొంతమందిని రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీల్లో నియమించారు. ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రెటరీలుగా కె.రామన్నపాత్రుడు(విశాఖ), యన్నేటి రమణ(విశాఖ), సెక్రెటరీలుగా అక్కరమాని మంగరాజు(విశాఖ), భగత విజయకుమార్(విశాఖ), రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రెటరీగా ఎస్.ఆనంద్‌బాబు(విశాఖ), రాష్ట్ర మైనారిటీ సెల్ సెక్రెటరీగా పటాన్ ఖాజావలి(విశాఖ), రాష్ట్ర సేవాదళ్ కమిటీ జాయింట్ సెక్రెటరీగా గవర నాయుడు(విశాఖ), రాష్ట్ర సాంస్కృతిక విభాగం కమిటీ సెక్రెటరీలుగా బొండాడ వెంకట రమణ(విశాఖ), సంపంగి శ్రీనివాసరావు(విశాఖ), జాయింట్ సెక్రెటరీగా కొండపు జగదీశ్వరరావు (విశాఖ), రాష్ట్ర న్యాయ విభాగ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్. కాళిదాస్‌రెడ్డి(విశాఖ), రాష్ట్ర అధికార ప్రతినిధిగా పాకా సత్యనారాయణ(విశాఖ), సెక్రెటరీలుగా జి.రోసి రెడ్డి(విశాఖ), ఊడా శ్రీనివాసరావు (విశాఖ), యర్రా శ్రీనివాసరావు(అనకాపల్లి), జాయింట్ సెక్రెటరీగా గండేపల్లి త్రినాథ్‌మూర్తి(విశాఖ), గాలి రామిరెడ్డి(విశాఖ), పంపన సత్యబాబు (అనకాపల్లి), ఎస్టీ సెల్ కమిటీ సెక్రెటరీలుగా గోవర్ధన్ గిరి(అనకాపల్లి), అసిర గోవింద(అనకాపల్లి), కిముడు త్రిమూర్తులు దొర(అనకాపల్లి), జాయింట్ సెక్రెటరీగా కిముడు శివలక్ష్మి(అనకాపల్లి) నియమితులయ్యారు.

ఎపిటా జీఎంకి యూకే పార్లమెంట్ గౌరవం

మహాత్మాగాంధీ మెడల్ ఆఫ్ ఆనర్ అవార్డు ప్రదానం



శ్రీధర్‌రెడ్డి

సాక్షి, విశాఖపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్న ఐటీఈసీ విభాగంలోని ఏపీ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ ఏజెన్సీ (ఎపిటా) జనరల్ మేనేజర్ వి.శ్రీధర్‌రెడ్డికి అరుదైన గౌరవం లభించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో అందించిన అత్యుత్తమ సహకారానికిగాను యూకే పార్లమెంట్ మహాత్మాగాంధీ మెడల్ ఆఫ్ ఆనర్‌తో సత్కరించింది. ఏటా యూకే పార్లమెంట్ ఆధ్వర్యంలో లండన్‌లో నిర్వహించే ఎన్‌ఆర్‌ఐ బిజినెస్ ఫోరంలో ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవలందించిన వందమందికి ఈ అవార్డు అందజేస్తారు. ఈ ఏడాది 35వ ఎన్‌ఆర్‌ఐ బిజినెస్ ఫోరంలో ఇచ్చిన అవార్డులకు ఎపిటా ఐటీ ప్రమోషన్స్ జీఎంగా నాలుగేళ్లుగా సేవలందిస్తున్న వి.శ్రీధర్‌రెడ్డిని ఎంపిక చేశారు. ఈ అవార్డు శ్రీధర్‌రెడ్డికి శుక్రవారం అందింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన బీచ్‌ఐటీ కాన్సెప్ట్‌ని ప్రపంచ దేశాల్లోని దిగ్గజసంస్థలకు పరిచయం చేయడంలో శ్రీధర్‌రెడ్డి ముఖ్యభూమిక వహించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో విశాఖతో పాటు.. రాష్ట్రంలోని వివిధ నగరాలకు ఐటీ, ఐటీ అనుబంధ సంస్థలు తమ కార్యకలాపాల్ని విస్తరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. యూకే పార్లమెంట్ అవార్డు అందుకున్న శ్రీధర్‌రెడ్డిని ఐటీ ప్రతినిధులు అభినందించారు. రాష్ట్ర ఆర్థిక, సాంకేతిక లక్ష్యాలకు అనుగుణంగా వాణిజ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో అగ్రస్థానంలో ఉన్న ఏపీని.. ఐటీ రంగంలోను గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తున్నట్లు శ్రీధర్‌రెడ్డి చెప్పారు.

సింహాచలం డిప్యూటీ ఈఓ సుజాత బదిలీ

విశాఖ సిటీ: సింహాచలం దేవస్థానం డిప్యూటీ ఈఓ ఎస్.సుజాత బదిలీ అయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో మండేశ్వరస్వామి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ అండ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అలాగే ఆమెకు విశాఖ దేవదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

విశ్వనగరంగా విశాఖే సీఎం జగన్ లక్ష్యం

- బక్కన్నపాలెంలో రూ.1.95 కోట్లతో స్పోర్ట్స్ థీమ్ పార్కు
- ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


స్పోర్ట్స్ థీమ్ పార్కులో షటిల్ ఆడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కార్పొరేటర్ ప్రియాంక

మధురవాడ: విశాఖను విశ్వనగరంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 6వ వార్డు బక్కన్నపాలెం సాయిప్రియ గార్డెన్ రోడ్డులో రూ.1.95 కోట్లతో నిర్మించిన స్పోర్ట్స్ థీమ్ పార్కును శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ముత్తంశెట్టి మాట్లాడుతూ నగరంలో పార్కుల అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. కొద్ది రోజుల క్రితమే యోగా, మెడిటేషన్ థీమ్ పార్కును ప్రారంభించామన్నారు. భీమిలిలో మళ్లీ ఎగిరేది వైఎస్సార్ సీపీ జెండాయేనని చెప్పారు. 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక మాట్లాడుతూ సీఎం జగన్ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తూ పని చేస్తున్న మంచి విజన్ ఉన్న నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శైలజావల్లి, వైఎస్సార్‌సీపీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, వార్డు అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, ఫుడ్ కమిషన్ సభ్యుడు కాంతారావు, పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, పోతిన ఎల్లాజీ, ఎన్.బాబ్జి, మన్యాల సోంబాబు, వరలక్ష్మి, యువజన విభాగం జిల్లా కార్యవర్గ సభ్యుడు రాయిన సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఎడెక్స్‌తో రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు

మహారాణిపేట: రాష్ట్ర ప్రభుత్వం ఎడెక్స్‌తో చేసుకున్న ఒప్పందం ఫలితంగా యువతకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి తదితరుల సమక్షంలో అమరావతిలో శుక్రవారం ఎడెక్స్‌తో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నుంచి వీసీ ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీసీ మాట్లాడుతూ దేశంలో మరెక్కడా ఇటువంటి కార్యక్రమాన్ని విద్యార్థులకు అందించలేదని, ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ముందడుగు వేసిందన్నారు. ఈ ఒప్పందం ద్వారా విదేశీ విశ్వవిద్యాలయాలు అందించే కోర్సులను ఆన్‌లైన్‌లో అభ్యసించి సర్టిఫికెట్లు సులువుగా పొందవచ్చునన్నారు. ఏయూ ఫ్యాకల్టీ చాంపియన్ ఆచార్య ఎం.రాంజీ మాట్లాడుతూ ఇటువంటి కోర్సులను రాష్ట్రంలో విద్యార్థులకు అందించడం ముఖ్యమంత్రి ఎంతో దార్శనికతతో తీసుకున్న నిర్ణయంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాళ్లు ఆచార్య జి.శశిభూషణరావు, ఆచార్య కె.శ్రీనివాసరావు, టి.శోభశ్రీ, ఆచార్య టి.షారోన్‌రాజు, డాక్టర్ లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్

నాగబాబు హంగామా!

- అనకాపల్లి నుంచి ఎంపీగా పోటీ అంటూ హడావుడి
- తాజాగా యలమంచిలిలో నివాసం ప్రకటన
- ఇంటిని సమకూర్చనున్న 'సుందరపు' బ్రదర్స్
- నాగబాబుది ఐరన్ లెగ్ అంటూ జనసేన క్యాడర్ గుబులు
- ఆ సీటుపైనే చింతకాయల విజయ్, దిలీప్ చక్రవర్తి, కొణతాల కన్ను
- టీడీపీ, జనసేన శ్రేణుల్లో అలజడి



సాక్షి, విశాఖపట్నం: తెలుగుదేశం పార్టీతో పొత్తులో భాగంగా సీట్ల కేటాయింపుపై స్పష్టత లేకపోయినా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు ఉమ్మడి విశాఖ జిల్లాలో హంగామా చేస్తున్నారు. అనకాపల్లి లోక్‌సభ స్థానం నుంచి తానే బరిలో ఉంటానంటూ అనుచరగణంతో లీకులు ఇప్పిస్తున్నారు. ఆ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. ఇప్పటికే ఇదే స్థానం నుంచి టీడీపీ తరపున తన కుమారుడు విజయ్‌ను నిలపాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తలపోస్తుండగా, రియల్ ఎస్టేట్ వ్యాపారి దిలీప్ చక్రవర్తిని బరిలోకి దించాలని మరో వర్గం ప్రయత్నిస్తోంది. ఆయన ఈ టిక్కెట్టును ఆశిస్తూ వివిధ రూపాల్లో డబ్బు పంపిణీ కార్యక్రమాలు కూడా చేపట్టారు. ఇంతలో ఇటీవలే జనసేనలో చేరిన మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ కూడా ఈ స్థానాన్ని ఆశిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో నాగబాబు వారం పది రోజులుగా అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో తిరుగుతూ, కార్యకర్తలతో సమావేశమవుతూ హడావుడి చేస్తున్నారు. వారం తిరగకుండానే గురువారం మరోసారి వచ్చారు. ఈసారి ఆయన యలమంచిలిలోనే నివాసం ఉండబోతున్నానని కూడా ప్రకటించారు. దీంతో జనసేన నుంచి అనకాపల్లి లోక్‌సభ అభ్యర్థిని తానేనని చెప్పకనే చెప్పారు. గురువారం రాత్రి పార్టీ సమన్వయకర్తలతో రాంబిల్లి మండలం వెంకటాపురంలో సమావేశమయ్యారు. ఒకపక్క పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెబుతూనే పర్యటనలు కొనసాగిస్తున్నారు. అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటే యలమంచిలిలో నివాసం ఉండాల్సిన అవసరం ఎందుకని టీడీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. అనకాపల్లి లోక్‌సభ స్థానం నుంచి నాగబాబు అభ్యర్థిత్వం ఖరారైందనే భావన కలిగించేందుకే ఈ సంకేతాలిస్తున్నారని వీరంటున్నారు. అయ్యన్నకు చెక్ పెట్టడానికే నాగబాబుకు ఈ సీటు ఖాయం చేశారన్న ప్రచారం కూడా టీడీపీ వర్గాల్లో జరుగుతోంది.

ముందుకొచ్చిన సుందరపు బ్రదర్స్..

నాగబాబుతో సన్నిహితంగా ఉంటున్న యలమంచిలి ప్రాంతానికి చెందిన సుందరపు బ్రదర్స్ (విజయ్‌కుమార్, సతీష్‌కుమార్) నాగబాబుకు నివాసం సమకూరుస్తున్నారని జనసేన నాయకులు చెబుతున్నారు. యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురంలో ఇటీవల నిర్మించిన భవనాన్ని నాగబాబు తాత్కాలిక నివాసానికి ఇస్తారని అంటున్నారు. అలా కానిపక్షంలో జనసేనలో మరో నాయకుడు పీవీజీ కుమార్ కూడా తన ఇంటిని ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్టు సమాచారం.

ఐరన్ లెగ్ అంటున్న శ్రేణులు..?

ఒకపక్క నాగబాబు అనకాపల్లిపై హంగామా చేస్తుంటే జనసేన పార్టీ శ్రేణులు మాత్రం ఆయనకు షాకిచ్చేలా చర్చించుకుంటున్నారు. నాగబాబుది ఐరన్ లెగ్ అని, అనకాపల్లి నుంచి పోటీ చేస్తే ఓటమి ఖాయమని, ఇక్కడ కాకుండా మరెక్కడ నుంచైనా పోటీ చేసుకోవడం మంచిదని గుసగుసలాడుకుంటున్నారు. దీనిని బట్టి నాగబాబు అనకాపల్లి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయడం వీరిలో చాలామందికి ఇష్టం లేదన్న విషయం స్పష్టమవుతోంది. మొత్తమ్మీద నాగబాబు చేస్తున్న హడావుడి ఇటు టీడీపీ, అటు జనసేన శ్రేణుల్లో అలజడి రేపుతోంది.

ఈపీడీసీఎల్ డైరెక్టర్‌గా శ్రీనివాసమూర్తి

సాక్షి, విశాఖపట్నం : ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా సి.శ్రీనివాసమూర్తి శుక్రవారం కార్పొరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 1986లో ఈపీడీసీఎల్‌లో అసిస్టెంట్ ఇంజినీర్‌గా చేరిన శ్రీనివాసమూర్తి వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తూ సీజీఎం హోదాలో 2023లో పదవీ విరమణ చేశారు. ఐటీ విభాగంలో విధులు నిర్వర్తించిన సమయంలో ఈస్టర్న్ పవర్ మొబైల్ యాప్, మైఈపీ, ఆన్లైన్ పేమెంట్, వాట్సాప్ ఆటోమేటెడ్ చాట్ తదితర ఐటీ ఆధారిత సేవలను రూపొందించారు. డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అతి కీలకమైన పదవిలో నియమించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఇంధనశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ విజయానంద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న వైఎస్సార్ జగనన్న కాలనీల్లో సమగ్ర మౌలిక సదుపాయాల ఏర్పాటులో భాగంగా ఇళ్లకు, వీధి దీపాలకు, వాటర్ వర్క్‌లకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు త్వరతగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ వేసవిలో విద్యుత్ సరఫరాలో నాణ్యత పెంచడం ద్వారా వినియోగదారులకు మరింత నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసమూర్తిని సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, డైరెక్టర్లు డి.చంద్రం, ఏవీవీ సూర్యప్రతాప్ అభినందించారు. సంస్థ ఉద్యోగులు, పలు యూనియన్, ఉద్యోగ సంఘాల నాయకులు శ్రీనివాసమూర్తిని సత్కరించి అభినందనలు తెలిపారు.

అయ్యో శివశంకరా.. ఎన్నాళ్లీ అవమానాలు?

- పెందుర్తిలో జనసేన నేతను పక్కన పెట్టిన అధినాయకత్వం
- కీలక కార్యక్రమాలకు అందని ఆహ్వానం
- అయోమయంలో శివశంకర్ వర్గీయులు

పెందుర్తి: జనసేనకు తొలి నుంచి క్రియాశీలకంగా ఉన్న తమ్మిరెడ్డి శివశంకర్‌ను ఆ పార్టీ అధిష్టానం దూరం పెట్టింది. జనసేన, ఆ పార్టీతో పొత్తులో ఉన్న టీడీపీ కీలక సమావేశాలకు ఆయనకు ఆహ్వానం అందడం లేదు. దీంతో శివశంకర్ అనుచరులు గుర్రుగా ఉన్నారు. 'పెందుర్తి నియోజకవర్గం జనసేన టికెట్‌ను మా శివశంకర్‌కే ఇస్తామని మా పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మాటిచ్చారు. కానీ ఇప్పుడు వేరే పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇచ్చి మా సార్‌ని పక్కన పెడుతున్నారు. మమ్మల్ని ఏ కార్యక్రమానికీ కూడా పిలవట్లేదు.' అంటూ పెందుర్తి నియోజకవర్గంలోని జనసేన నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం సుజాతనగర్‌లో జరిగిన జనసేన నియోజకవర్గ ఆత్మీయ సమావేశానికి ఆ పార్టీ రాష్ట్ర స్థాయి నేత, పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న తమ్మిరెడ్డి శివశంకర్‌కు ఆహ్వానం అందలేదు. దీంతో అతని వర్గీయులు తీవ్ర ఆగ్రహానికి గురై వేదిక వద్దే నిరసన వ్యక్తం చేశారు. అయినా పట్టించుకోని జనసేన అగ్ర నాయకత్వం.. శివశంకర్‌ను మరోసారి తీవ్రంగా అవమానించింది. శనివారం మధ్యాహ్నం వేపగుంటలో జరగనున్న టీడీపీ నేత నారా లోకేష్ శంఖారావానికి కూడా శివశంకర్‌తో పాటు అతని వర్గీయులెవ్వరికీ ఆహ్వానం దక్కలేదు. అయితే బండారు చిరకాల ప్రత్యర్థి జనసేన జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబుకు లోకేష్ సమక్షంలో ప్రసంగించేందుకు ఆహ్వానం అందడం గమనార్హం. ఈ మతలబు ఏంటో అర్థం కాక పెందుర్తి నియోజకవర్గ జనసేన కార్యకర్తలు జుట్టు పీక్కుంటున్నారు.

ఆదిత్యునికి ప్రణమిల్లి..

- ఘనంగా రథ సప్తమి పూజలు
- సింహగిరిపై సూర్యభగవానుడిగా అప్పన్న దర్శనం
- పరవశించిన భక్తజనం


సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న అప్పన్న


బీచ్‌లో పూజలు చేస్తున్న మహిళలు

సింహాచలం: ప్రత్యక్ష దైవానికి జగతి భక్తితో ప్రణమిల్లింది. సకల జీవరాసులకు ప్రాణశక్తినిచ్చి చల్లగా చూడమని లోకబాంధవుడిని ప్రార్థిస్తూ రథసప్తమి రోజున అఖిల భక్తకోటి పూజలు చేసింది. సింహగిరిపై శుక్రవారం రథసప్తమి పూజలను పాంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి ఉదయం 7 గంటల నుంచి వైదికులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో హంసమూలన ఉన్న రాతి రథంపై ఉదయం శ్రీదేవి, భూదేవి సమేతుడై శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి సూర్యభగవానుడిగా దర్శనమిచ్చారు. సాయంత్రం సూర్యప్రభ వాహనంపై సింహగిరి మాడ వీధుల్లో తిరువీధితో కనువిందు చేశాడు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, గంగధార జలాల అభిషేకం, పంచామృతాభిషేకం, ఆదిత్య హృదయ పారాయణ పఠనంలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి దంపతులు, ట్రస్ట్‌బోర్డు సభ్యురాలు పెనుమత్స శ్రీదేవివర్మ, దేవస్థానం డిప్యూటీ ఈవో సుజాత, ఈఈ శ్రీనివాసరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో మహిళలు సాగర తీరంలో సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు.

నిరాశ్రయులను రాత్రి బసలకు తరలించండి

- జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ ఆదేశం
- నైట్ షెల్టర్ నిర్వాహకులతో సమీక్ష


సమావేశానికి హాజరైన నైట్ షెల్టర్ నిర్వాహకులు

డాబాగార్డెన్స్: నగర రహదారులు, ఫుట్‌పాత్‌లు, ఫ్లైఓవర్లపై నిద్రిస్తున్న నిరాశ్రయులను జీవీఎంసీ నిర్వహిస్తున్న నైట్ షెల్టర్లకు తరలించేలా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ఆదేశించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం అదనపు కమిషనర్ కేఎస్ విశ్వనాథన్‌తో కలిసి ఆయన నైట్ షెల్టర్ల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిరాశ్రయుల తరలింపునకు మూడు బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్(యూసీడీ) కేవీ పాపునాయుడుకు సూచించారు. ఆరుబయట నిద్రించడం వల్ల పలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. రాత్రి బస చేసిన నిరాశ్రయులు మరుసటి రోజు వారికి సంబంధించిన ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని నైట్ షెల్టర్ నిర్వాహకులకు సూచించారు. మహిళా నిరాశ్రయులను ప్రత్యేకంగా ఐసీడీసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా బస కేంద్రాలకు తరలించాలన్నారు. ప్రతి నెలా నైట్ షెల్టర్ నిర్వాహకులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని, అందరూ విధిగా హాజరు కావాలని కమిషనర్ ఆదేశించారు. గాజువాక, అనకాపల్లి జోన్లలో నైట్ షెల్టర్ల ఏర్పాటుకు కేంద్రాలు గుర్తించాలని అదనపు కమిషనర్, ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు సూచించారు. నైట్ షెల్టర్ నిర్వాహకుల గౌరవ వేతనాలు పెంచేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో భూపేష్ నగర్, టీఎస్ఆర్ నైట్ షెల్టర్ల నిర్వాహకులు కొల్లి సింహాచలం, ప్రగడ వాసు, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, పట్టణ ప్రణాళికాధికారి సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పక్కా


మాట్లాడుతున్న మాజీ మంత్రి గంటా

ఎంవీపీ కాలనీ: బీజేపీతో టీడీపీ పొత్తు పక్కాగా ఉంటుందని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఎంవీపీ కాలనీలోని తన నివాసంలో గంటా విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 19న ఉత్తర నియోజకవర్గంలో శంఖారావం సభ జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలకు టీడీపీ వ్యతిరేకం కాదన్నారు. అన్ని పథకాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని చెప్పారు. అమ్మఒడి ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఇస్తామన్నారు. రాజధాని ఫైల్స్ సినిమాను ప్రజలకు చేరకుండా అడ్డుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామారావు, జనసేన నాయకురాలు ఉషాకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పౌర రక్షణ సంస్థలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మహారాణిపేట: పౌర రక్షణ సంస్థలో పలు అంశాలపై శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 18 నుంచి 50 సంవత్సరాల లోపు వయస్సు ఉండి, పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్ జెరాక్స్ కాపీలతో సంప్రదించాలని జిల్లా ఉప పౌర రక్షణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ అండ్ ఫైర్ ఫైటింగ్, వార్డెన్స్ సర్వీస్, కమ్యూనికేషన్‌లో 20 రోజుల పాటు శిక్షణ ఇస్తామన్నారు. శాంతిపురం(గురుద్వార జంక్షన్) పౌర రక్షణ సంస్థ, డోర్ నంబరు 50-94-14/6లో సంప్రదించాలని ఆయన కోరారు.

105 మంది ఉక్కు ఉద్యోగులకు నెహ్రూ అవార్డులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం 105 మంది ఉద్యోగులకు జవహర్‌లాల్ నెహ్రూ అవార్డులను ప్రకటించింది. స్టీల్‌ప్లాంట్ అభివృద్ధికి విశేషంగా కృషి చేసే ఉద్యోగులకు ఏటా ప్లాంట్ ఆవిర్భావ దినోత్సవం ఫిబ్రవరి 18న ఈ అవార్డులను అందజేస్తారు. ఇందులో భాగంగా ఈ ఏడాది 56 మంది అధికారులు, 49 మంది కార్మికులను అవార్డుల కోసం ఎంపిక చేశారు. ఆదివారం జరిగే సంస్థ ఆవిర్భావ వేడుకల్లో సీఎండీ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేయనున్నారు.

నేటి నుంచి విశాఖలో లోకేష్ పర్యటన

మహారాణిపేట: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన శంఖారావం కార్యక్రమం శనివారం నుంచి విశాఖ జిల్లాలోకి ప్రవేశిస్తుందని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ చెప్పారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎస్.కోట నుంచి విశాఖ జిల్లా పెందుర్తిలోకి ప్రవేశిస్తుందని చెప్పారు. మధ్యాహ్నం పెందుర్తి సభ అనంతరం భీమిలి నియోజకవర్గంలో సభ నిర్వహిస్తారని చెప్పారు. ఆదివారం ఉదయం తూర్పు నియోజకవర్గం గాదిరాజు ప్యాలెస్‌లో, మధ్యాహ్నం దక్షిణ నియోజకవర్గంలోను, సాయంత్రం పశ్చిమ నియోజకవర్గం గోపాలపట్నంలో సభలు జరుగుతాయని వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి సతివాడ శంకర్రావు, 98వ వార్డు డివిజన్ ప్రధాన కార్యదర్శి పైడి రాజ పాల్గొన్నారు.

(Under Section 3 (1) of the A.P. Domestic Irrigation and Industrial Water grid pipelines (Acquisition of Right of user in land) Act, 2018.

PRELIMINARY NOTIFICATION

Whereas it appears to the District Collector, Visakhapatnam that the lands specified in the schedule below and situated in Vepagunta Village of Pendurthi Mandal and Venkatapuram Village of Gopalapatnam, Visakhapatnam District are needed for Acquisition of Right of user in land a public purpose, for executing the Distribution Network improvement 24 X 7 water supply to the public under NORTH-WEST sector of GVMC under the Subsection 1 of section 3 of the A.P., Domestic, irrigation and industrial Water Grid Pipelines (Acquisition of Right of uses of Land) Act-2018, notice to that effect is hereby given to all to whom if may concern in accordance with the provisions of AP Domestic, irrigation and Industrial Water Grid Pipelines (Acquisition of Right of user of Land) Act - 2018.

There are no habitations, on the proposed acquisition of lands of Ac. 0.57cts (2758 sq. yards) and Ac.0.02cts (85 sq.yards) total measuring an extent of Ac. 0.59cts. (2843 sq. yards)

Now therefore, in exercise of the powers conferred under Seciton-12 of the Act, the District Collector, Visakhapatnam hereby designates the Revenue Divisional Officer, Visakhapatnam his staff and workmen to exercise the powers conferred under the above said section.

Objections to the acquisition, if any, may be filed by the persons(s) interested within 30 (thirty) days from the date of publication of this Notification as provided under Section 4 (1) of the act before the competent Authority.

SCHEDULE

Sl No	Name of the Mandal and Village	Sy. No.	Total Extent Ac Cts.	Extent Under Acquisition Ac. Cts	Classification (as per Gilman)	Name of the Pattadar Enjoyer	Boundaries North	Boundaries South	Boundaries East	Boundaries West	Details of Trees Structures etc., if any
1	2	3	4	5	6	7	8				9
1	Pendurthi (M) Vepagunta (V)	77/1	145.00	0.57 (2758.0 Sq. Yards)	Zeroithi Mettu (Banjari)	Pattadar Enjoyer Road	Sy.No 77/1	Sy.No 77/1	Sy.No 86	Venkatapuram Village	Nil
2.	Gopalapatnam(M) Venkatapuram(V)	76/1 part	100.38	0.02cts (85 Sq.yards)	Konda Poramboke	Konda Poramboke	CC Road	CC Road	CC Road	CC Road	Nil

Yours faithfully
Revenue Divisional Officer
Visakhapatnam